క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

మద్దిరాల : ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం మద్దిరాల మండలానికి రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్ల యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భూభారతి చట్టంపై ఏర్పాటు చేయనున్న అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. కావున పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి వెంకన్న, పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్త కృష్ణమూర్తి, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, బర్పటి ఉపేందర్, దగ్గుల మల్లయ్య, శ్యాంరెడ్డి, ఎల్లు అశోక్ రెడ్డి, చామకూరి శ్రీనివాస్, కూజ ఎల్లేష్, దండెంపల్లి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



శేఖర్‌ను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : దళితరత్న అవార్డు గ్రహీత, టీఎంఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాతాకుల శేఖర్‌ను అర్వపల్లిలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక దేవదాస్, పూలే–అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, వినోద్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మద్దిరాల : మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన కొమ్ము రాజలింగం ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏలేటి నారాయణరెడ్డి, ఏలేటి శ్యాంసుందర్‌రెడ్డి, ఏలేటి జ్ఞానేశ్వర్‌రెడ్డి, వాసిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, గుర్రాల సురేందర్‌రెడ్డి, గుర్రాల ఇంద్రారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు.. ప్రాణం ముద్దు



అవగాహన కల్పిస్తున్న ప్రభాకర్

మద్దిరాల : డ్రగ్స్ వద్దు.. ప్రాణం ముద్దు అని మండల పరిధిలోని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. డ్రగ్స్, మద్యం మహమ్మారికి దూరంగా ఉండాలని శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు, హమాలీలకు వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, హమాలీలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు డు మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులను ప్రభు త్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఇంటింటి ప్రచారం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఉపాధ్యాయులు నల్లా శ్రీనివా సులు, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ పనులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం గ్రీన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతివనంలో మొక్కలకు ఎంపీడీఓ టి.గోపి నీళ్లు పెట్టారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గజవెల్లి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలకు నీళ్లు పెడుతున్న ఎంపీడీఓ గోపి

కొమ్మలు నరికారు.. తొలగింపు మరిచారు



జేజే నగర్‌లో రోడ్డు వెంబడే పడేసిన చెట్లకొమ్మలు



జేజే నగర్‌లో కరెంట్ తీగలతో మెలితిరిగిన చెట్ల కొమ్మలు

- నరికిన కొమ్మలను రోడ్ల వెంబడే వదిలేసిన విద్యుత్ సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు

తాళ్లగడ్డ (సూర్యాపేట): సూర్యాపేట మున్సిపాలిటీలోని టూటౌన్ పరిధిలో గల వివిధ వార్డుల్లో కరెంట్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను ఇటీవల విద్యుత్ అధికారులు నరికివేశారు. కానీ రోజుల తరబడి వాటిని తొలగించకుండా వీధుల వెంటే ఉంచారు. దీంతో వాహనదారుల రాకపోకలకు ఆటంకంగా మారాయి. వాటి కింద పురుగు బూసి చేరుతున్నాయని, వెంటనే తొలగించాలని సూర్యాపేట పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మరికొన్ని చెట్లు..

సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డ, జేజే నగర్‌లతో పాటు మరికొన్ని వార్డుల్లో తీగలతో మెలిదిరిగి ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది తొలగించలేదు. కేవలం రోడ్ల వెంట కనిపించే చెట్ల కొమ్మలను మాత్రమే కొట్టివేశారని, కొన్ని ప్రాంతాల్లో నరికిన కొమ్మలను రోడ్లపైనే వదిలివేశారని పట్టణవాసులు చెబుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లకొమ్మల కుప్పలు తీసివేయిస్తామని తెలిపారు.

ప్రమాదకరంగా ఉన్నవాటినే వదిలేశారు

కరెంట్ తీగలకు కొద్దిగ ఆనుకొని ఉన్న చెట్లను కూడా కొట్టేశారు. కానీ కొన్ని ప్రాంతాల్లో విపరీతంగా పెరిగి తీగలను చుట్టుముట్టిన చెట్లను మాత్రం వదిలేశారు. అసలు ఎక్కువ ప్రమాదకరమైన వాటినే వదిలివేయడం సరికాదు. మున్సిపల్ అధికారులు, కరెంటు అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించాలి.

– నవీన్, స్థానిక యువకుడు

త్వరలో తొలగిస్తాం

పట్టణంలోని పలు కాలనీల్లో ఇప్పటికే విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాం. అక్కడక్కడా ఇంకా కొన్ని వీధుల్లో తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను కూడా తొలగిస్తాం. తొలగించిన కొమ్మలను రోడ్ల వెంబడి నుంచి వెంటనే తీసివేసేలా మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాం. వెంటనే చెట్ల కొమ్మల కుప్పలను తీయిస్తాం.

– యశ్వంత్, టూటౌన్ ఏఈ



తాళ్లగడ్డలో కరెంట్ తీగలను కమ్మిన చెట్లు





జేజే నగర్‌లోని పలు వీధుల్లో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లకొమ్మల కుప్పలు

వరంగల్ సభకు సైకిల్ యాత్ర



వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సైకిళ్లపై వెళ్తున్న నాయకులు

సూర్యాపేట : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సూర్యాపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సైకిల్ యాత్రకు ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ విరాళాలు అందజేస్తున్నారని తెలిపారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. కొరివి వీరన్న విరాళం అందజేయగా, ఎల్గూరి రాంబాబు గౌడ్ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాలి సాయికిరణ్, వెన్న రవితేజరెడ్డి, మంద కమలాకర్, దొనకొండ నరేష్, కొమ్ము ప్రవీణ్, గోనె అశోక్, రుద్రారపు నాగరాజు, రాకురి సైదులు, ప్రభాకర్, శివరామకృష్ణ, గణేష్, గట్టు సాయి, దేశగాని శ్రీనివాస్ గౌడ్, శిగ గణేష్ పాల్గొన్నారు.

నీటితొట్ల నిర్వహణపై పట్టింపేదీ..

- వేసవిలో నీటి కోసం అల్లాడుతున్న మూగజీవాలు
- నీటితొట్లను వినియోగంలోకి తీసుకురావాలని పాడిరైతుల వేడుకోలు



కుంటపల్లిలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి

మద్దిరాల : వేసవి ప్రారంభంలోనే చెరువులు, బావుల్లో నీరు అడుగంటుతున్నాయి. దీంతో గొర్రెలు, మేకలు ఇతర మూగజీవాలు దాహార్తి తీర్చుకునేందుకు అల్లాడిపోతున్నాయి. ఎండలకు మూగజీవాలకు నీటిని అందించడం కోసం గత ప్రభుత్వం గ్రామాల్లో నీటితొట్లను నిర్మించింది. ఈ నీటితొట్ల నిర్వహణను గ్రామపంచాయతీలకు అప్పగించింది. కానీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంతో నీటితొట్లు నిరుపయోగంగా మారాయి. వాటిల్లో నీరు నింపకపోవడంతో పశువుల దాహార్తి తీరని దుస్థితి నెలకొంది. మద్దిరాల మండలంలో 16గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నీరు అడుగంటింది. దీంతో మేతకు వెళ్లిన మూగజీవాలకు తాగేందుకు నీరు లేక అల్లాడుతున్నాయి. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్ల నిర్వహణ సరిగా లేక అవి నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో నీటి తొట్లు శిథిలావస్థకు చేరడంతోపాటు చుట్టూ పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి దర్శనమిస్తున్నాయి. మండలంలోని గోరెంట్ల, పోలుమల్ల, చందుపట్ల, కుక్కడం, మామిండ్లమడవ, రెడ్డిగూడెం గ్రామాల్లో నీటితొట్లు ఉన్నాయి. ఒక్కో నీటితొట్టి నిర్మాణానికి ఉపాధిహామీ పథకంలో రూ.24వేలు కేటాయించి నిర్మించారు. ప్రస్తుతం పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో అవి వినియోగంలో లేకుండాపోయాయి. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి నీటితొట్లను శుభ్రం చేసి, నీటితో నింపి మూగజీవాలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



గ్రామాల్లో వ్యవసాయానికి అనుసంధానంగా చాలా మంది రైతులు పశువులు, గేదెలను పెంచుతున్నారు. గొర్రెల కాపరులు కూడా వేల సంఖ్యల్లో జీవాలను పెంచుతున్నారు. అయితే ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో వాటి దాహార్తిని తీర్చేందుకు రైతులు, గొర్రెల కాపరులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్లను శుభ్రం చేసి, నీటితో నింపి మూగజీవాల దాహార్తిని తీర్చాలి.

– అవిలయ్య, మాజీ ఎంపీటీసీ, చిన్ననెమిల



గుమ్మడవెల్లిలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్టి



ముకుందాపురంలో శిథిలావస్థకు చేరిన నీటితొట్టి

నీటి సమస్య లేకుండా చూడాలి

అర్వపల్లి : అర్వపల్లిలో పాలేరు జలాలను రెగ్యులర్‌గా సరఫరా చేసి, నీటి సమస్య లేకుండా చూడాలని పూలే–అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. అర్వపల్లిలో పాలేరు జలాలను రెండు రోజులకోసారి సరఫరా చేయడంతో స్థానికంగా నీటి సమస్య ఏర్పడుతుందని చెప్పారు. వేసవిలో నీటి వాడకం పెరగడం, రెండు రోజులకోసారి ఈ నీటిని ఇవ్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటి నుంచైనా ప్రతిరోజూ నీటిని సరఫరా చేయాలని కోరారు.

కొనుగోళ్లు ఆలస్యం చేయొద్దు

తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలోని ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గునగంటి యాదగిరి, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం



సూర్యాపేట అర్బన్ : ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



అర్వపల్లి : బొల్లంపల్లిలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



భానుపురి : నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్యాపేట అర్బన్ : జమ్మూ కశ్మీర్ పహల్గామ్ వద్ద యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన మారణహోమం హేయమైన చర్య అని, ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరం అని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డీమార్ట్ సెంటర్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీఎల్ మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నీ ఐక్యంగా ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని అన్నారు. ప్రపంచ శాంతి గురించి, మానవ హక్కుల గురించి పోరాడాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తొగటి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రాము, జిల్లా కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, దేవర మల్లేశ్వరి, దేశగాని హేమలత, నాయకులు పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, నాగరాజు, పెంద్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం

పహల్గామ్‌లో యాత్రికులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానవీయమని, ఈ దాడిని తమ పార్టీ ఖండిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముందుగా ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దాడిని యావత్ ప్రపంచం ఖండిస్తుందన్నారు. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, దేవర మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, లత్తు పాల్గొన్నారు.

భానుపురి : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ ర్యాలీలో అబ్దుల్ రహీం, కరిముల్లా జావిద్ బేగ్, పొలగాని బాలుగౌడ్, చింతమళ్ల రమేష్, అన్నమయ్య రాము, సిద్దిక్, బొడ్డు సాయి, కస్పరాజు రమేష్, కోడి శివయాదవ్, మద్దెబోయిన శ్రీనివాస్, తిరుమలేష్, బొజ్జ సంజయ్, ఆలేటి మాణిక్యం, నాగుల వాసు, అయూబ్ ఖాన్, పందిరి మల్లేష్, పిడమర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి బొల్లంపల్లిలో గురువారం రాత్రి బీజేపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ జరిపారు. ఉగ్రమూకల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బొడ్డు వీరేందర్, బొమ్మిడి రామ్మూర్తి, శాగంటి నాగరాజు, కోనేటి గవాస్కర్, బయ్య సతీష్, అంకిరెడ్డి మహేష్, బొడ్డు జానయ్య, రావుల సతీష్ పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

తుంగతుర్తి : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ దాడిని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం



అర్వపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



నూతనకల్‌లో ర్యాలీ..

అర్వపల్లి : ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అర్వపల్లిలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ మాట్లాడారు. దోమల నియంత్రణకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ పలు రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ అధికారులు సునీత, కళమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు గౌతమి, వశిత, వాణి, హెల్త్‌అసిస్టెంట్ కుంభం వీరయ్య, ఏఎన్‌ఎంలు సైదమ్మ, నాగరాణి, విజయశాంతి, గిరిజ, శ్వేత, శైలజ పాల్గొన్నారు.

మలేరియా నివారణకు కృషి చేయాలి

నూతనకల్ : మలేరియా నివారణకు కృషి చేయాలని డాక్టర్ లిఖిత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దోమలను పూర్తిస్థాయిలో నివారించాలన్నారు. దోమలు అనేక రకాల వ్యాధులకు మూలకారణం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శరణ్, పీహెచ్ఎన్ తారమ్మ, జి.చిన్న, మౌనిక, జ్యోతి, రజిని, విజయ, పుష్ప, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చెరువు మట్టి తరలింపు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండలం ఏపూరు గ్రామంలోని సుబ్బ సముద్రం చెరువు నుంచి కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీలు, ట్రాక్టర్లతో చెరువు మట్టి తరలిస్తున్నారు. కొంతమంది ప్లాట్ స్థలాల్లో, మరికొందరు ఇళ్లలో, రోడ్ల వెంట మట్టిని పోసుకుంటున్నారు. చెరువులోని మట్టిని వ్యవసాయ భూములకు రైతులు ఇరిగేషన్ అధికారుల అనుమతులతో వాడుకోవాల్సి ఉండగా.. కొంతమంది ఇష్టానుసారంగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.



చెరువు నుంచి అక్రమంగా తరలిస్తున్న మట్టి

క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ



క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్న మండల వైద్యాధికారి స్రవంతి

పెన్‌పహాడ్ : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. శుక్రవారం పెన్‌పహాడ్ మండల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో 22మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందజేసిన పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శశిరేఖ,భూతరాజు శ్రీనివాసులు, భూతరాజు సైదులు, అనిల్, లింగాల రాజు,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

అర్వపల్లి : వరంగల్‌లో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు ఉప్పెనలా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో శుక్రవారం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తొడుసు మల్లేష్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు నున్న యాదగిరియాదవ్, నున్న సురేష్, జానిమియ, సాలయ్య, మహేష్, ఏకాంబ్రాచారి, ఆంజనేయులు, ఉప్పలాచారి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ. రజాక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోడి శ్రీనివాస్ యాదవ్, వడ్డాణం మధుసూదన్, మల్యాల నర్సయ్య పాల్గొన్నారు.

ఇళ్ల పనుల పరిశీలన

నడిగూడెం : మండలంలో పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా కాగితరామచంద్రాపురంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు నీలం శైలజతో ఆయన మాట్లాడారు. ఇంటి బేస్‌మెంట్ నిర్మాణ పనులు పూర్తి కాగానే లక్ష రూపాయలు అకౌంట్‌లో పడ్డాయా అని అడిగి తెలుసుకున్నారు. డబ్బులు వచ్చాయని ఆమె కలెక్టర్‌కు సమాధానం ఇచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

కూంబింగ్ నిలిపివేయాలి

సూర్యాపేటటౌన్ : ములుగు జిల్లా కర్రె గుట్టల్లో కొనసాగుతున్న పోలీస్ కూంబింగ్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గుట్టల్లో కూంబింగ్‌ను వ్యతిరేకిస్తూ సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ సెంటర్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, కోకన్వీనర్ ఎల్.భద్రయ్య, రేపాక లింగయ్య, ముల్కలపల్లి రాములు, డేవిడ్ కుమార్, పేర్ల నాగయ్య, బూర వెంకటేశ్వర్లు, పబ్బతి వెంకటేశ్వర్లు, కరీం, వెంకట్ యాదవ్, మాధవరెడ్డి, కోటయ్య, చామకూరి నర్సయ్య పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

మార్కెట్‌యార్డులో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎల్సోజు చామంతి

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేసవిలో ఎండల దృష్ట్యా రైతుల దాహార్తిని తీర్చడానికే చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేష్, ఎండీ.హఫీజ్, వేణురావు, రాముగౌడ్, దామెర కృష్ణమూర్తి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



బక్కహేమ్లాతండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జయసుధసుధాకర్‌రెడ్డి

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం బక్కహేమ్లాతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిప్రసాద్, సీసీ సూరారపు సరస్వతి, గుగులోతు కృష్ణ, బంటు బద్రి, దామోదర్‌నాయక్, రఘుపతి, పాతులోతు వీరన్న, జలేందర్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో శనివారం భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హరికిశోర్‌శర్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని, మండలంలోని రైతులందరూ సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.